# <u>మంత్రి శ్రీ మనోజ్ సిన్హా గారితో  03.12.2018న జరిగిన  చర్చలపై ఏయూఏబి సమీక్ష</u>

కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ మనోజ్ సిన్హా గారు 3.12.2018న ఏయూఏబి నాయకులతో చర్చించారు. ఈ చర్చల అనంతరం ఏయూఏబి సమావేశం ఛైర్మన్ కా. చందేశ్వర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. మంత్రిగారి తో జరిగిన చర్చలపై ఈ సమావేశం సమీక్షించింది. ఈ క్రింది అభిప్రాయాలకువచ్చింది:

1. ఏయూఏబి సమ్మెపిలుపు కు సర్వత్రా నాన్- ఎగ్జిక్యూటివ్స్ మరియు ఎగ్జిక్యూటివ్స్ నుండి మంచి స్పందన వచ్చింది.
2. ఈ స్పందన కారణముగా  సెక్రెటరీ టెలికాం 2.12.2018న మరియు మంత్రి గారు 3.12.2018న ఏయూఏబి నాయకులతో చర్చించారు.
3. ఈ చర్చలలో సెక్రెటరి డిఓటి మరియు మంత్రి గారు చెప్పిన విషయాలు:
   a) సాధ్యమయినంత త్వరలో బిఎస్ఎన్ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ ఇచ్చేందుకు కేబినెట్ అనుమతి కోసం ప్రయత్నాలు జరుగుతాయి. ఇందుకు ఇతర మంత్రిత్వ శాఖలతో  సంప్రదించేందుకు డిఓటి ఒక సీనియర్ ఆఫీసర్ ని డెప్యూట్ చేస్తుంది.
   b) సర్వీసులో వున్న వారి పే రివిజన్ కు, రిటైరయిన వారి పెన్షన్ రివిజన్ కు సంబంధం లేకుండా చేశాము. సాధ్య మయినంత  త్వరగా పెన్షన్ రివిజన్ జరుగుతుంది.
   c) బిఎస్ఎన్ఎల్ చెల్లించే పెన్షన్ కంట్రిబ్యూషన్ విషయం లో ప్రభుత్వ ఆర్డరు అమలు చేయబడుతుంది.
   d) డైరెక్టు రిక్రూటీస్ కు 30 శాతం సూపర్  యాన్యుయేషన్ బెనిఫిట్సు విషయంలో మేనేజిమెంటు ఇస్తున్న కంట్రిబ్యూషన్ మార్చి 30,2019 నాటికి 3 శాతం, ఆ తరువాత మరో 4 శాతం అదనముగా పెంచబడుతుంది. స్టాండర్డ్ పే స్కేల్సు విషయం లో బిఎస్ఎన్ఎల్ ప్రతిపాదనను ఆమోదించాలని ఏయూఏబి డిమాండ్ చేసింది. దీనిని పరిశీలించాలని మంత్రి గారు డిఓటి అధికారులను ఆదేశించారు.
   e) వేతన సవరణ  పరిష్కారం  విషయం లో డిఓటి మరియు బిఎస్ఎన్ఎల్ లకు మరి  కొంత సమయం ఇవ్వాలని ఏయూఏబి అభిప్రాయపడింది.

పరిస్థితిని కూలంకుషముగా పరిశీలించిన అనంతరం తదుపరి చెప్పేంతవరకు సమ్మె వాయిదా వేయాలని సమావేశం ఏకగ్రీవముగా నిర్ణయించింది.